


# పాత సామాను

## అనిసెట్టి శ్రీధర్

జీవితం పాదుకు వాత్సల్య
పచ్చగా పెరుగుతుంది. అది
లుప్తమయి ఇచ్చి పుచ్చుకోవడా
యాంత్రికత మనలనావహి
జాగ్రత్త సుమా! అన్నిచలమల
హెచ్చరిక చేస్తున్న హృద్యంగమ



**పా**త సామాను కొనడమంటే నాకు బొత్తిగా ఇష్టం ఉండదు. కాని తప్పింది కాదు. బ్రహ్మచారిని గనుక గదిలో ఒక్కడ్నే మకాం. సంసార. సాగరాన్ని ఈదుతున్న నా సహోద్యోగులంత పిల్ల కాలువలో జలకాలాడినట్టు అనుభూతి చెందడానికి నా గదికి వస్తుంటారు. వచ్చినవాళ్ళు కాసేపు అవీ, ఇవీ మాట్లాడి, నాలుగు పుస్తకాలు తిరగేసి, ఇంకేం చెయ్యాలో తోచక గదిని పరకాయించి చూసి ''టి.వి ఏదోయ్'' అనడిగేవారు. లేదని చెప్పగానే 'వాట్ టి.వి లేదా?' అంటూ బోలెడు ఆశ్చర్యపోయే వాళ్ళు. రైలంటే తెలియని తెగలున్నాయని చెబితే నేనూ ఇలానే ఆశ్చర్యపోయానొకసారి.

మొదటి బహుమతి పొందిన కథ

**ఇం**తమందిని సమ్మోహితుల్ని చేస్తున్న ఆ టి.వి మహత్యం ఏమిటో తెలుసుకోవాలనుకున్నాను. డబ్బు కూడబెట్టి వస్తువు కొనడమనేది జరగనిమాట అని గ్రహించి, ఆఫీస్‌లో లోన్ పెట్టి టి.వి. కొన్నాను. టి.వి. స్టాండ్ మాత్రం కొనలేకపోయాను డబ్బు చాలక.

''కొత్త స్టాండ్ ఎందుకండీ. రతన్‌బాబు దగ్గరకెళ్ళారంటే సెకండ్‌హాండ్‌వి తక్కువ ధరకి కొట్టెయ్యొచ్చు'' సలహా ఇచ్చాడు ఓ సహోద్యోగి.


అలా పాత సామాను కొనడానికి బయలుదేరాను.

xxx xxx xxx

రతన్‌బాబు ఇంటికి నన్ను అఫ్సర్, ఆంజనేయులు తీసుకెళ్ళారు. ఇద్దరికి ఒకరంటే ఒకరికి పడదు.

కాలింగ్ బెల్ నొక్కగానే లోపల నుండి ఒక ముసలా విడ వచ్చింది.

జలం పోస్తుంటే అది చల్లగా,
లేనినాడు బాంధవ్యం అనేది
లు, కలిసి బతకడాలు అనే
ంది. కాదు- ఆవహించింది
ఎండినాక మిగిలేది ఎడారేనన్న
మైన కథ!





"అబ్బాయి స్నానం చేస్తున్నాడు. సామాను కోసమేగా" అడిగింది. ముఖంలో చెరగని నవ్వు తలూపాడు అఫ్సర్.

"చూస్తూ ఉండండి. ఈలోగా అబ్బాయి వచ్చేస్తాడు" అందామె.

"ఆవిడ రతన్‌బాబు తల్లి. అబ్బో పెద్ద కబుర్ల పోగు" గోడౌన్‌కేసి దారితీస్తూ అన్నాడు అఫ్సర్.

ఒకే కాంపౌండ్‌లో ఇంటి పక్కనే గోడౌన్. చాలా పెద్దది. రకరకాల సామాన్లు కింద పేర్చి ఉన్నాయి. కుర్చీలు, టేబుళ్ళు, షోకేసులు, టీపాయ్‌లు... ఒకటేమిటి ఇంటికి అవసరమయిన అన్ని రకాల సామాన్లు ఉన్నాయి. ఒక సోఫాసెట్, రెండు చెక్క బీరువాలు. ఒక డైనింగ్ టేబుల్ సెట్. అవసరం లేకపోయినా అన్నీ పరిశీలనగా చూస్తూ కలయతిరుగుతున్నాం.

ఒక ఉయ్యాల తొట్టి చూడముచ్చటగా ఉంది. పూర్వకాలం దంపతులు పిల్లల్ని కనడం పూర్తయ్యేసరికి పెద్ద కూతురు పురిటికొచ్చేసేది. ఇప్పుడు పిల్లల సంఖ్యకీ, ఇళ్ళ సైజుకి నియంత్రణ కనుక ఇలాంటివి ఇక్కడకు చేరుతున్నాయన్నమాట.

"ఆలూ లేదు, చూలూ లేదు. ఉయ్యాల తొట్టి కొన్నాట్ట వెనకటికి నీలాటి వాడే" అఫ్సర్‌కి చురక అంటించాడు ఆంజనేయులు.

అఫ్సర్ నాలాగే బ్రహ్మచారి.

**'నేను నెలల ప్రాయంలో ఉయ్యాలలూగానా? ఒక అమృత హస్తం జోకొడుతూ, తీయని కంఠస్వరంతో జోలపాడుతూ తన మెత్తని ఎదకేసి హత్తుకుంటుంటే ఆదమరచి నిద్రపోయానా?'**

కొంచెం ప్రక్కకి తిరిగి చూస్తే తప్పటడుగులు వేసే పిల్లలకి ఆసరా ఉండే ముక్కాలి చక్రాల బండి.

"అది కొనుక్కోవోయ్ ఆంజనేయులూ. మందు మోతాదు ఎక్కువైనపుడు పనికొస్తుంది" రిటార్టిచ్చాడు అఫ్సర్.

**'నేనా బండిని తోసుకుంటూ. తప్పటడుగులు వేస్తుంటే, ఎక్కడ పడిపోతానో అనే అదుర్దాతో రెండు చేతులు రక్షగా నిలిచేవా?'**

'ఉఫ్' తల విదిల్చాను. ఎందుకని మర్చిపోదామని ప్రయత్నిస్తున్న మర్చిపోయిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడం.

నాకు కావలసిన టి.వి స్టాండ్ వెదుకుతున్న సమయంలో కుర్తా, పైజమా ధరించిన ఒక నడివయస్కుడు గోడౌన్‌లోకి ప్రవేశించాడు. కొద్దిగా నెరిసిన గడ్డాన్ని చేత్తో నిమురుకుంటూ మా వద్దకు నడిచాడు. అఫ్సర్, ఆంజనేయులు ఆయన్ని పలకరించారు. ఆయనే రతన్‌బాబు.

తెల్లటి తెలుపు, నిండైన విగ్రహం.

మామ్మగారి పోలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వయసు నలభై దాటి ఉంటుంది.

"ఈయన టి.వి స్టాండ్ కొనాలంటే వచ్చాం."

"అలాగా. ప్రస్తుతం ఏమీ ఉన్నట్టు లేదు. వారం తర్వాత రండి. ఈలోగా రావచ్చు" అంటూ వెనుదిరిగాడు.

పాడవే కోకిలా
పాడవే ఇంపుగా
ప్రాణముల్ హాయిచే
పరవశమొందగా
పాట పాడవె తీయగా
కోకిలా? పాట పాడవెతీయగా!
[బసవరాజు]

ఇంతలో ఎందుకో మామ్మగారు గోడౌన్‌లోకి వచ్చారు.

"నువ్వెందుకొచ్చావ్" కటువుగా ప్రశ్నించాడు రతన్‌బాబు.

"సామాను దులుపుదామని"

"ఇప్పుడేం అవసరంలేదు" కసురుకున్నాడు. ఆవిడ ముఖం చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయింది. నా మనసు చివుక్కుమంది.

*** *** ***

వారం తర్వాత ఒకనాడు ఆఫీసునుండి నేరుగా రతన్‌బాబు ఇంటికి వెళ్ళాను. తలుపు దగ్గరగా వేసి ఉంది. రెండుసార్లు కాలింగ్‌బెల్ నొక్కాను. ఎవరూ రాలేదు. 'ఎవరూ లేరా' అనుకుంటూ ప్రక్కన గోడౌన్ వేపు వెళ్ళాను. తలుపు తెరిచి ఉంది. రెండవసారి రావడంతో ఒక రకమైన చనువు లాంటిది వచ్చింది. వ్యాపారం బాగా సాగుతుందనుకుంటాను. పోయినసారి కనబడ్డ సామాన్లలో కొన్ని లేవు. కొన్ని కొత్తవి వచ్చి చేరాయి. నాకు కావల్సిన టి.వి స్టాండ్స్ రెండు ఉన్నాయి. ధర ఎంతో కనుక్కోవాలి. హఠాత్తుగా ఎక్కడ్నుంచో ఊడిపడ్డట్టు నాముందు ప్రత్యక్షమయింది మామ్మగారు. చేతిలో ఉన్న కర్రకి చివర గుడ్డముక్క వేలాడుతోంది. సామాన్లు దులిపే కర్ర కాబోలు.

"మీరెప్పుడొచ్చారు" ఆశ్చర్యపోతూ అడిగాను.

"ఎవరు వారు వచ్చేరు? పువ్వుల తేరుపై!"
"క్రొత్త కారు! క్రొత్త కారు!"
"చైత్రరథంలోన, శ్యామపత్ర పథంపైన
ఎవరా వచ్చేది?"
"అది ఉగాది! అది ఉగాది!"
"కుసుమలతా పతాక!
కోయిల బాకా!
వహవ్వా! ఎన్నాళ్ళకు రాక!"
[కృష్ణశాస్త్రి]

"నేను రావడమేమిటి నాయనా. ఇక్కడే ఉంటాను. నువ్వు రావడం కూడా చూశాను. నువ్వు నన్ను గమనించలేదనుకుంటాను."

నా ఆశ్చర్యం రెట్టింపయింది. ఈ పాత సామాను మధ్యలో ఎక్కడ కలిసిపోయిందో గమనించి ఉండను.

"మా అబ్బాయి కోడలు కూతుర్ని తీసుకుని బజారెళ్ళాడు. వచ్చేస్తూ ఉంటారు. మనవడేమో ట్యూషన్‌కెళాడు. ఇంట్లో ఎవరూ లేరా, ఏమీ తోచక ఈ పని పెట్టుకున్నాను. రావయ్యా. అబ్బాయి వచేవరకూ కూర్చుందువుగాని" మా ఇద్దరికీ పూర్వం ఎంతో పరిచయమున్నట్టు ఆహ్వానిస్తూ ఇంటివైపు దారి తీసిందావిడ.

హాల్లో కూర్చున్నాను. "కాస్త మంచినీళ్ళు ఇమ్మంటావా?"

తలూపాను. నేనే అడుగుదామనుకున్నాను. ఆవిడ గ్లాసు తీసుకొచ్చి చేతికిచ్చింది. చల్లటి మజ్జిగ.

"పెళ్ళయిందా నాయనా?

"లేదండి"

"అమ్మా, నాన్న నీతోనేనా ఉండడం"

"అబ్బే నేనొక్కడ్నే.."

"వాళ్ళే ఊళ్ళో ఉండేది?"

తప్పు చేసినవాడిలా తలొంచుకున్నాను. ఎవరో చేసిన తప్పుకి ఆ ఎవరో కూడా తెలీని స్థితిలో మరొకళ్ళు శిక్ష అనుభవించవలసిన స్థితి. కొద్ది క్షణాలు మౌనంగా ఉండి ఆశ్చర్యం కలిగించేలా 'చాలా అదృష్టవంతుడివబ్బాయ్" అందావిడ.

కాసేపు ఇద్దరం ఏం మాట్లాడలేదు. తర్వాత మా ఇద్దరిమధ్యా మాటల పోటీ పెట్టినట్టు సంభాషణ దొర్లింది. ఆవిడ ఎక్కువగా తన భర్త గురించి, ఆయన తనని ఎంత ప్రేమగా చూసుకునేవాడో వర్ణించింది. ఆయన మొదలుపెట్టిన వ్యాపారమే ఇపుడు కొడుకు చూసుకుంటున్నాడు. ఆయన అలవాట్ల గురించి చెబుతూ నవ్వించింది. ఆవిడ గలగలా మాట్లాడుతుంటే ఎంతసేపైనా వినాలనిపించింది. మాటలమధ్యలో రతన్‌బాబు కాక ఆవిడకో కూతురుందని, ఇదే ఊళ్ళో సంబంధం చేశారని చెప్పింది. మనవడు పదో తరగతి, మనవరాలు ఆరూ చదువుతున్నారు. చీకూ, చింతలేని జీవితం అన్నమాట. కాని ఆవిడంత ఆనందంగా ఉన్నట్టు కనిపించదు. పైగా నన్ను 'అదృష్టవంతుడివి' అంటోంది.

ఏదో అడగబోయేంతలో ఆవిడ మనవడు కాబోలు వచ్చాడు. వస్తూనే పుస్తకాల సంచీ ఓ మూలకి గిరాటేసి వాళ్ళ నానమ్మకేసి ఉరిమినట్టు చూశాడు.

తర్వాత నాతో "మా అమ్మా, నాన్నా ఇంట్లోలేరు. దయచేసి మీరు మరోమారు వస్తారా?" అని ఎంతో మర్యాదగా ఇంగ్లీషులో అడిగాడు.

మర్యాదకి మారుపేరయిన ఇంగ్లీషు వాళ్ళకే మర్యాద నేర్పేలా ఉందా కుర్రాడి స్వరం.

"వస్తానండి" లేచి వచ్చేశాను. ఆ కుర్రాడికెందుకంత కోపం వచ్చిందో? వీధిలో నడుస్తుంటే గుర్తుకొచ్చింది. ఆఫీస్ నుండి తెచ్చిన పత్రిక వాళ్ల ఇంట్లో మర్చిపోయాను.

లోపల నుండి కేకలు వినబడుతుంటే గుమ్మంలోనే ఆగిపోయాను. కర్టెన్ తొలగించి హాల్లోకి తొంగి చూశాను. ఎవరూ లేరు. లోపలి గదిలో ఆ కుర్రాడు వాళ్ల నానమ్మ మీద అరుస్తున్నాడు.

“...... అన్నీ చెప్పడం పూర్తయిందా. మేము నిన్ను రాచి రంపాన పెడుతున్నామని, టి.వి బెడ్ రూమ్‌లో పెట్టుకున్నామని చెప్పావ్. పాన్లకి మొహం వాచిపోయి ఉన్నావేం. అదే చెప్పుంటావు. ఇంటికి ఎవడొస్తే వాళ్లతో చెప్పుకు ఏడవడమే. ఏం నీకు తిండి పెట్టడం లేదా, గుడ్డ ఇవ్వడం లేదా. ఎందుకు మామీదలా పడి ఏడుస్తావు”

“ఎందుకురా అన్నేసి మాటలంటావు. నేను ఎవరితోనూ ఏమీ చెప్పలేదురా విజ్జూ....’ ఆవిడ ప్రాధేయపడుతోంది.

“మళ్లీ అబద్ధాలొకటి. మానాన్నని రానీ నీ సంగతి చెప్తా” కయ్యిమన్నాడు. ఇంతలో ఎందుకో ఆవిడ హాల్లో కొచ్చింది. నన్ను చూసి ఒక్క క్షణం తత్తరపడింది.

“పత్రిక మర్చిపోయాను” సోఫాలో ఉన్న పత్రిక నందుకుని రెండు అంగల్లో బయటపడ్డాను. బుర్ర వేడెక్కిపోయింది. పదిహేనేళ్ల కుర్రాడి నోటి నుండి అటువంటి మాటలా? ఇక కొడుకు, కోడలు ఆవిడ పట్ల ఎలా ప్రవర్తిస్తారో ఊహించుకోవచ్చు. ఆవిడ ముఖంలో గూడుకట్టుకుని ఉన్న వెలితికి కారణం అర్థమవుతోంది.

నాలుగైదు రోజులపాటు ఇతరత్రా పనులుండడం వల్లా, రతన్‌బాబు ఇల్లు చాలా దూరం కావడం వల్లా అటు వెళ్లలేకపోయాను. కాని మాటిమాటికీ ఆవిడ రూపమే నా కళ్ల ముందు కదలాడుతుండేది.

* * *

ఆ రోజు ఆదివారం. పదింటికల్లా తయారయి గదికి తాళం వేసి వీధిలోకి వచ్చాను. ఎండ మాడ్చేస్తోంది. సినిమానా, లైబ్రరీయా అని ఆలోచిస్తూ నడుస్తున్న నాకు ఆవిడ ఎదురయింది.

“మీరు.... ఇటువైపు....” ఆనందాశ్చర్యాలతో అడిగాను.

“మా అమ్మాయి ఈ వీధిలోనే బాబూ ఉండేది. చూసి వెళదామని వచ్చాను. నువ్వు....”

“నా గదీ ఈ వీధిలోనేనమ్మా. రండి కాసేపు కూర్చుందురుగాని”

ఆహ్వానించాను. లోపలికొస్తూనే గదిని పరకాయించి చూసింది.

ఆడవి తన స్వభావానికి విరుద్ధంగా చాలా సేపు మాట్లాడలేదు. ఉండబట్టలేక నేనే కదిపాను.

“ఆ రోజు మీ మనవడు మీ మీద అరవడం అనుకోకుండా విన్నాను” టి.వి. అని, పాన్లని అంటున్నాడు....”

“పిచ్చి సన్నాసి. వాడికి కోపం జాస్తి. నాకు టి.వి. చూడడమంటే ఇష్టం. ఇంతకు ముందు టి.వి. హాల్లో ఉండేది. నేను పాడు చేసేస్తానట. అందుకని వాళ్ల పడకగదిలో పెట్టుకున్నారు. వాళ్లు ఉండగా నేనెలా వెళతాను ఆ గదిలోకి. బయటకు వెళ్లినపుడల్లా పడక గదికి తాళం వేసుకుంటారు. నాకు కాలక్షేపం ఎలా అవుతుంది. రోజూ ఒక పాన్ నమలందే నిద్రపట్టదు. రతన్ నాన్నగారు బ్రతికుండగా రోజూ ఆయనే తెచ్చి పెట్టేవారు. ఆయన పోయాక రతన్ డబ్బులివ్వడం మానేశాడు. దుబారా అట.”

పాన్ అర్ధరూపాయి. నెలకు పదిహేను రూపాయలు. ఎంత దుబారా. పిల్లకు మంచి ఐస్‌క్రీమ్ ఒకటి కొనిపెట్టచ్చు.

“అయినా టి.వి. చూడకపోతేను, పాన్ నమలకపోతేను చచ్చిపోతానా? ఆ డబ్బులు నెలనెలా మా అమ్మాయి ఇస్తుందిలే. పిల్లలకి ఏదైనా చేసి తీసుకెళ్లవలసింది పోయి, నేనే దాని దగ్గర పుచ్చుకుంటున్నాను.”

కోకిలా! నీదు వువ్వదేనె కూతలందు
తీపి తగ్గినదేమి? యుద్యాపనమ్ము
సంతరించితివేమొ, వసంతవేళ
నీవు వూనిన సువ్రత నియమాని

పికిలి పిట్టలూదెడు నీలలకు నొకింత
యొదుగవలసెను నీదు కుహూ స్వనంబు
కాలగతి మేరు శిఖరము కప్పుగప్పి
యుండవచ్చును కాటుక కొండరీతి

[విశ్వనాథ]

“పదిహేను రూపాయల కోసం అంత దూరం నుండి మీరు రావాలా?”

“వచ్చినా ఉపయోగం లేకుండా పోయింది. మా అల్లుడికి ఇంకా జీతాలు రాలేదుట. బడిపంతుళ్లకి మల్లే బ్యాంకు మేనేజర్లకు కూడా జీతాలు సరిగా రావా నాయనా?” అమాయకంగా అడుగుతోందామె.


నాకు చాలా బాధగా అనిపించింది. రతన్‌బాబు మీదా, అతని చెల్లిలి మీదా నాకు పట్టరాని కోపం వచ్చింది. ఇద్దర్నీ కలిపి నిలేద్దామన్నంత ఆవేశం కలిగింది.

“మీ అబ్బాయికి, కోడలికి మీరంటే ఎందుకంటే అలక్ష్యం.”

“ఎవరినని ఏముంది ? రోజులలా ఉన్నాయి కాబోలు. ఈ రోజుల్లో పిల్లలు జమా, తల్లిదండ్రులు ఖర్చూనూ. వాళ్ళిద్దరికీ నా ఉనికి పడదనుకో. పోనీ పిల్లలైనా నాతో సఖ్యంగా ఉండనివ్వరు.

కొమ్మలో కోయిలా ‘కో’ యంటదే
రాగతనమో ఏమొ బాగు వోగెరుగుదే
కొమ్మలో కోయిలా ‘ కో’ యంటదే!
తరిమి తరిమేశాను
తిరిగ “ కోకో” యంది
ఆడించె ఆటగా
పాడించె పాటగా
కొమ్మలో కోయిలా ‘కో’ యంటదే
రాగతనమో ఏమొ బాగువోగెరుగదే!

[నండూరి]



వాళ్ళకు మాటలు నేర్పి చెడగొడుతున్నారు. ఏ పనిలోను నేను జోక్యం చేసుకోకూడదు. ఇంటికి ఎవరైనా వచ్చినా వాళ్ళతో మాట్లాడడం వాళ్ళకు ఇష్టం ఉండదు.”

ఆవిడ కళ్ళు చెమ్మగిల్లాయి. ఎలా ఓదార్చాలో తెలియలేదు.

“మీరు ఉంటున్న ఇల్లు మీ స్వంతమేగా?”

“స్వంతమే.”

“అంటే మీ వారి స్వార్జితమా?”

“అవును.” నా ప్రశ్నకి ఇంకా సమాధానం దొరకలేదు.

“మీ వారు విల్లు ఏమీ వ్రాయలేదా?”

“అదా. మా అబ్బాయి నాతో ఏవో సంతకాలు పెట్టించుకున్నాడులే. బంధువులు నన్ను మందలించారు. ఎందుకు సంతకం పెట్టావంటూ. ఇల్లు నా పేరనుంటే కొడుకు, కోడలు నా గుప్పిట్లో ఉండేవాళ్ళుట. మనుమలు మనసుల్లో ఉండాలి గాని, గుప్పిట్లో ఉండడమేమిటి?” నిజమే.

“మా అబ్బాయి తీరే అంత. ఎండనపడి వస్తారా. ఎంత సామానుకొనని మంచినీళ్ళు తాగుతారా అని కూడా అడగడు. వాళ్ళ నాన్నగారి పోలిక ఒక్కటీ రాలేదు వాడికి.”

హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చినట్టయి టి.వి. పెట్టాను. వ్యాపార ప్రకటనలు, తరువాత ఏదో సీరియల్ ప్రసారమవుతోంది. నేనొకడ్ని ఉన్నాననే విషయం మరిచిపోయి టి.విలో లీనమైపోయిందావిడ. చాలాసేపు టి.వి చూస్తూనే సమయం గడిచిపోయింది. మధ్య మధ్యలో మాటలు. నేను బయటికి వెళ్ళి కాసేపటికి తిరిగొచ్చాను.

“టైమెంతయుంటదబ్బాయ్.”

చెప్పాను. ఆవిడ కంగారుపడిపోతూ “అయ్యో అంతటయిమయిందా. నేను స్పృహలో లేననుకుంటా. ఇంత ఆలస్యంగా ఇంటికెళితే మా అబ్బాయి చిందులేస్తాడు. నే వస్తా నాయనా” అంటూ వెళ్ళడానికి ఉద్యుక్తురాలయింది.

“మామ్మగారూ. ఒక్క నిమిషం” అంటూ ఆవిడ చేతిలో ఒక పొట్లం పెట్టాను. బయటకెళ్ళినపుడు వీధి చివరి పాన్ షాపులోఓ నాలుగు పాన్లు కట్టించుకొచ్చాను.

ఆవిడ పొట్లం కేసి చూసి తలపైకెత్తింది. కళ్ళలో జలజల నీళ్ళు. ఏదో చెప్పడానికో, దీవించడానికో అన్నట్టు చెయ్యి పైకెత్తింది. నోట మాట రాలేదు. నేను వారించబోయి, వారించలేక ఊరుకున్నాను. కలుసుకున్నది రెండు, మూడు సార్లే. ఆవిడ ఎంతో ఆత్మీయురాలిలా గోచరించింది.

*** ***

నేను మళ్ళీ రతన్‌బాబు ఇంటికి వెళ్ళలేదు. మామ్మగారు ఎప్పుడైనా ఎదురుపడితే గదికి తీసుకెళ్ళేవాణ్ణి. పిచ్చాపాటి మాట్లాడుకునేవాళ్ళం. ఆవిడ తన ఇంటి సంగతులు ఎప్పుడూ ఎత్తలేదు. నేనూ అడగలేదు. మా మైత్రీ బంధం నాకు ప్రమోషన్ వచ్చి బదిలీ అయ్యేంత వరకు కొనసాగింది.

ఊరు వదిలి వెళ్ళేటప్పుడు నా దగ్గరున్న పాత సామానుని అమ్మలేదు. నా లాంటి, మామ్మగారి లాంటి అనాథలున్న శరణాలయానికి ఇచ్చేశాను.